## త్రిభువన్ బిల్లుతో 8 లక్షల మందికి శిక్షణ భేష్

- రాజ్యసభలో ఎంపీ వద్దిరాజు ప్రసంగం




4

కెరటం
( సామాన్యుడి ఆయుధం )
న్యూస్
బుధవారం 02 ఏప్రిల్ 2025
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# రాజీవ్ యువ వికాసం ప్రతిష్టాత్మక పథకం

- 9వేల కోట్లు వెచ్చిస్తున్నాం
- ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు స్వీకరణ పొడగింపు
- వీడియో కాన్ఫరెన్స్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుంది, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. సోమవారం సాయంత్రం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు సూచనలు చేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పదివేల కోట్లు ఖర్చు చేస్తుందని, అధికారులు అంతా మనసుపెట్టి మిగతా 2లో..

## సహకార ప్రగ్యా పథకం పురోగతి వివరాలేంటి..?

- తెలంగాణ రాష్ట్రంలో ప్రాంతీయ శిక్షణా కేంద్రాల సంఖ్య ఎంత..?
- లోక్ సభలో కోరి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

4



## విమానయాన రంగ అభివృద్ధి అవసరమే..

- ఎంపీ వద్దిరాజు రాజ్యసభలో ప్రసంగం

3



## పొట్టపెంజర రాజారావు చిత్ర పటానికి నివాళులు అర్పించిన రెవెన్యూ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి

- రాజారావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన లచ్చిరెడ్డి

2



## హెచ్ సీయు భూములను పరిరక్షించాలి

- రాజ్యసభలో ఎంపీ వద్దిరాజు డిమాండ్




**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

విలువైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడవలసిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో నెలకొన్న సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని వేలం వేసేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని రాజ్యసభలో మంగళవారం సాయంత్రం మాట్లాడుతూ ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ భూముల్లో చెరువులతో పాటు అరుదైన వృక్ష సంపదతో పాటు పెద్ద సంఖ్యలో జింకలు,నెమళ్లు,పక్షులు ఉన్నాయని,ఇది జీవవైవిధ్యానికి నెలవుగా ఉందని ఎంపీ వద్దిరాజు వివరించారు. అత్యంత విలువైన ఈ భూముల్ని వేలం వేయవద్దంటూ విద్యార్థులు,అన్ని వర్గాల ప్రజలు అభ్యర్థిస్తున్నారని, వీటిని కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై, మనందరిపై ఉందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.

# రాజీవ్ యువ వికాసం ప్రతిష్టాత్మక పథకం

(మొదటిపేజీ తరువాయి..)

పనిచేయాలని, నిరుద్యోగులకు సేవ చేసే భాగ్యం ఈ పథకం ద్వారా అధికారులకు కలుగుతుందని డిప్యూటీ సీఎం సూచించారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రాజెక్ట్ ఇది అని వివరించారు. ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకునేందుకు యువత కష్టపడ్డారు. చిన్న పొరపాటు వచ్చిన అధికారులు వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ, ఈడబ



ల్యుఎస్ అన్ని వర్గాల గురించి ఆలోచించి మొదటిసారి చేస్తున్న స్వయం ఉపాధి పథకం ఇది అన్నారు. గతంలో మంజూరీ అయినా చివరి వరకు నిధులు విడుదల చేయలేదని అన్నారు. ధరఖాస్తుధారులు ఎంపీడీఓ కార్యాలయాలు, మునిసిపాలిటీలో నేరుగా ధరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. మంత్రులు జిల్లాలకు వచ్చినప్పుడు పథకానికి సంబంధించిన ప్రగతి సమాచారం అందించి వారి నుంచి సలహాలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యేలకు పథకానికి సంబందించిన పూర్తి సమాచారాన్ని అందించాలని ఆదేశించారు. వరుస సెలవుల నేపథ్యంలో ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు గడువు పెంచాలని అధికారులను ఆదేశించారు. జూన్ 2న అర్హులకు శాంక్షన్ లెటర్లు ఇవ్వాలని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండింగ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి జిల్లాలో ఒక యువ అధికారిని నియమించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం

- సన్నబియ్యం పథకం ప్రారంభోత్సవంలో తుంబూరు దయాకర్ రెడ్డి





**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సన్న బియ్యం పథకం మంగళవారం నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి పెద్దతండా, ఖమ్మం రూరల్ మండలం తీర్థాల, నేలకొండపల్లి మండలం మంగాపురం తండా గ్రామాల్లో జరిగిన సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు బియ్యం పంపిణీ అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాలను ఉ ద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ప్రతి పేదవాడు తృప్తిగా భోజనం చేయాలనే సద్దుదేశ్యంతో ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. లబ్ధిదారులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్నారని పేర్కొన్నారు.

# పొట్టపెంజర రాజారావు చిత్ర పటానికి నివాళులు అర్పించిన రెవెన్యూ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి

- రాజారావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన లచ్చిరెడ్డి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

విశ్రాంత ఆర్డీఓ పొట్టపెంజర రాజారావు మృతి రెవిన్యూ శాఖతోపాటు రెవెన్యూ ఉద్యోగులకు తీరని లోటు అని తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులు వి లచ్చిరెడ్డి అన్నారు మంగళవారం విశ్రాంత ఆర్డీఓ రాజారావు కుటుంబ సభ్యులను కలిసి వారిని ఓదార్చారు ఈ సందర్భంగా రాజారావు చిత్రపటానికి లచ్చిరెడ్డి నివాళులర్పించారు ఈ సందర్భంగా





ఆయన మాట్లాడుతూ రాజారావు ప్రభుత్వ ఉద్యోగిగా నిబద్ధతతో నిజాయితీగా ప్రభుత్వానికి ప్రజలకు సేవలు అందించాలని గుర్తు చేసుకున్నారు రెవెన్యూ పత్రిక నిర్వహించడంలో రాజారావు పాత్ర ఎంతో ఉందని ఆయన కృషి వల్లనే అనేకమైన వ్యాసాలు కథనాలు రాసుకున్నామని అని తెలిపారు ఆయన జీవితాంతం నిజాయితీతో క్రమశిక్షణగా ఆదర్శవంతమైన జీవితం జీవించారని లచ్చిరెడ్డి గుర్తుచేసుకున్నారు రెవిన్యూ వ్యవస్థకు మంచి పేరు తెచ్చిన రాజారావు కుటుంబ సభ్యులకు తాము అండగా ఉంటామని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి తెలిపారు.

**లచ్చిరెడ్డికి గరికె ఉపేంద్ర రావు సన్మానం....**

మంగళవారం ఖమ్మం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి బృందానికి గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు ఆద్వర్యంలో శాలువా బొకేతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇటీవల మృతి చెందిన పొట్ట పెంజర రాజారావు కుటుంబ సభ్యులను జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి తో కలిసి గరికె ఉపేంద్రరావు, రాష్ట్ర నాయకులు, పరామర్శించి వారికి ఓదార్పును కలిగించారు. అనంతరం లచ్చిరెడ్డి తో కలిసి గరికె ఉపేంద్ర రావు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గరికె ఉపేంద్రరావు, పాకా రమేష్, శ్రీనివాస్ శంకర్రావు, ప్రేమ్ కుమార్, పాల్ సింగ్, పాండు నాయక్, సలీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# విమానయాన రంగ అభివృద్ధి అవసరమే..

- ఎంపీ వద్దిరాజు రాజ్యసభలో ప్రసంగం

**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

విమాన వస్తువుల ఆసక్తుల రక్షణ బిల్లు-2025 దేశ విమానయాన రంగాన్ని రూపాంతరం చేయగల సామర్థ్యం కలిగిన ఒక కీలకమైన, చట్టపరమైన సంస్కరణ అని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఇది కేవలం చట్టపరమైన మార్పు మాత్రమే కాదని, అంతర్జాతీయ విమానయాన పరిశ్రమలో మన దేశం నాయకత్వం వహించేలా తీసుకున్న గొప్ప చర్య అని వ్యాఖ్యానించారు. ఈ బిల్లు దేశ విమానయాన పరిశ్రమ భవిష్యత్తును రక్షించడం, అంతర్జాతీయ పెట్టుబడిదారుల నమ్మకాన్ని పెంచడం, విమానయానాన్ని మరింత అందుబాటు లోకి తేవడానికి దోహదపడుతుంద న్నారు. గత సంవత్సరం 376.43 మిలియన్ల మంది మన దేశం నుంచి,మన భూభాగం మీదుగా ప్రయాణిం చారని తెలిపారు. 2030 నాటికి మన దేశం అమెరికా, చైనా తర్వాత ప్రపంచంలో మూడవ అతిపెద్ద విమానయాన మార్కెట్‌గా మారనుందని ఒక అంచనా ఉందన్నారు.ఇప్పటికే ఇండిగో, ఎయిర్ ఇండియా వంటి ఎయిర్‌లైన్స్ 1,000 కిపైగా కొత్త విమానాల కోసం ఆర్డర్లు ఇచ్చాయన్న సమాచారం ఉందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.అలాగే, విమానాశ్రయాల సంఖ్య 153 నుంచి 350కి పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయని తెలిపారు.ఈ విషయంలో ఎంతగానో కృషి చేస్తున్న మా తెలుగు బిడ్డ మంత్రి రామోహన్ నాయుడును అభినందిస్తున్నన్నారు. ఈ వృద్ధికి భారీ స్థాయిలో పెట్టుబడులు అవసరమవుతాయని నిపుణులు చెబుతున్నారని ఎంపీ రవిచంద్ర అన్నారు. ఈ బిల్లు 2008లో భారత్ ఆమోదించిన కేప్ టౌన్ కన్వెన్షన్‌ను




చట్టవ్యవస్థలో ప్రవేశపెడుతున్నదని ఆయన అన్నారు. విమానాల ఫైనాన్స్, లీజింగ్‌లో అంతర్జాతీయ ప్రమాణాలను తీసుకురావడం విమాన యాజమాన్య హక్కులను రక్షించడం, ఎయిర్‌లైన్ల దివాళా సమస్యలతో ఎదుర్కొనే సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని ఎంపీ వద్దిరాజు తెలిపారు.సెక్షన్ 3 - కేప్ టౌన్ కన్వెన్షన్‌ను భారతదేశ చట్టంగా మార్చడంసెక్షన్ 6 - దివాళా తీసిన ఎయిర్‌లైన్ల వద్ద ఉన్న విమానాలను 60 రోజుల్లో రికవరీ చేసుకునే హక్కు,సెక్షన్ 7- ఈ బిల్లు ద్వారా ఇతర చట్టాల కంటే ప్రాధాన్యత లభిస్తుందని పేర్కొన్నారు. ఈ చట్టం వల్ల దేశ విమానయాన రంగంలో పెట్టుబ డులు పెరుగుతాయని, టిక్కెట్లు చౌక అవుతాయ ని, మరింత మంది విమాన ప్రయాణాన్ని ఎంచుకునే అవకాశం పెరుగుతుందని ఎంపీ రవిచంద్ర వివరించారు. తెలంగాణకు సంబంధి ంచి ముఖ్యమైన అంశమేమంటే, హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం దేశంలో ప్రధాన విమాన కేంద్రాలలో ఒకటని ఎంపీ రవిచంద్ర చెప్పారు.అయినప్పటికీ, హైదరాబాద్ నుంచి అమెరికాకు నేరుగా ఎలాంటి విమాన సర్వీసులు లేకపోవడం విచారించదగిన దన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 10.2 లక్షల మంది హైదరాబాద్ నుంచి అమెరికాకు ప్రయాణించారని ఎంపీ వద్దిరాజు తెలిపారు.ఢిల్లీ నుంచి అమెరికాకు ప్రయాణించే ప్రయాణికులలో 40%మంది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారేనని, విద్యార్థులు, గ్రీన్‌కార్డు హోల్డర్లు, ఐటీ, ఫార్మా ఉద్యోగులు,వ్యాపారవేత్తలు పెద్ద సంఖ్యలో అమెరికాకు వెళ్తున్నారని ఎంపీ రవిచంద్ర తెలిపారు. కానీ,షికాగో-హైదరాబాద్ మధ్య 90% ఆక్యుపెన్సీతో నేరుగా నడిచే విమాన సేవలు రద్దు చేయడం జరిగిందని ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. కావున, హైదరాబాద్ నుంచి న్యూయార్క్, షికాగో, శాన్ ఫ్రాన్సిస్కో వంటి పెద్ద నగరాలకు నేరుగా సర్వీసులను ప్రారంభించాల్సిందిగా సభలో ఉన్న పౌర విమాన యాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడును ఎంపీ వద్దిరాజు కోరారు.తెలంగాణలో కొత్త విమానాశ్రయాలను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు ఉన్నప్పటికీ భద్రాద్రి కొత్తగూడెం గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఇంకా పూర్తిస్థాయిలో ఆమోదానికి నోచుకోలేదని ఎంపీ రవిచంద్ర చెప్పారు.నిజాం కాలంలో,ఆ తర్వాత 80వ దశకంలో విమానాలు నడిచిన మామూనూర్ (వరంగల్) విమానాశ్రయం పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన మంత్రి నాయుడుకు ఎంపీ వద్దిరాజు కృతజ్ఞతలు తెలిపారు.దీని పనులను మరింత ముమ్మరం చేయాల్సిందిగా మంత్రికి విజ్ఞప్తి చేశారు.అదిలాబాద్, నిజామాబాద్ (జక్రాన్ పల్లి), రామగుండం విమానాశ్రయాల కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు,బీఆర్ఎస్ ఎంపీలు పదేళ్లు విశేష కృషి చేశారని రవిచంద్ర తెలిపారు.మా తెలుగు వారందరికి బాగా కావలసిన వారు మంత్రి రాంమోహన్ నాయుడు హయాంలో ఈ ఐదు విమానాశ్రయాలు పూర్తవుతాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.ఈ బిల్లు విమానయాన రంగంలో భారతదేశాన్ని అంతర్జాతీయ స్థాయిలో మరింత బలంగా నిలబెట్టేందుకు సహాయపడుతుందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని దీనిని మనస్పూర్తిగా స్వాగతిస్తున్నానని ఎంపీ వద్దిరాజు చెప్పారు.

# ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.90.50లక్షలు

- మంత్రి పొంగులేటి చొరవతో సుడా నుంచి నిధులు మంజూరు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



ఏదులాపురం మున్సిపాలిటీ: తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవతో పాలేరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి సుడా నుంచి రూ.90.50లక్షల విడుదల అయ్యాయి. ఈ విషయాన్ని సంబంధిత మున్సిపల్ అధికారులు ధృవీకరించారు. ప్రధానంగా వేసవి అధికంగా ఉండటంతో దానిని దృష్టిలో ఉంచుకుని తాగునీరు సమస్య తలెత్తకుండా వాటి పరిష్కారం కోసం రూ.50లక్షలు, మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పడిన డివిజన్ల సుందరీకరణలో భాగంగా డివైడర్ల మధ్య మొక్కల ఏర్పాటుకు రూ.15.50లక్షలు, అదేవిధంగా ప్రజల ఆరోగ్యాన్ని, భద్రతను దృష్టిలో ఉంచుకుని శానిటేషన్, ఎల్ఈడీ వీధిలైట్ల ఏర్పాటుకు రూ. 25లక్షల కేటాయింపు జరిగింది. ఇతర మున్సిపాలిటీలకు ధీటూగా ఏదులాపురం మున్సిపాలిటీని తీర్చిదిద్దేందుకు మంత్రి పొంగులేటి విశేష కృషి చేస్తున్నారని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. నిధుల విడుదల పై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ..

- సీఎం రేవంత్ రెడ్డి మరియు మంత్రుల ఫోటోలకు పాలాభిషేకం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగర 28వ డివిజన్ ప్రకాశ్ నగర్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని 28వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల లక్ష్మీ వెంకన్న పాల్గొని ప్రారంభించారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ పథకం నిరుపేదలకు ఒక వరమన్నారు . ఆహార భద్రతాకార్డులకు ఒక్కొక్కరికీ ఆరు కేజీలు , అన్నపూర్ణకార్డు లబ్ధిదారులకు పది కేజీలు , అంత్యోదయ కార్డు లబ్ధిదారులకు ముప్పై కేజీల చొప్పున అందించనున్నట్లు తెలిపారు . కావున డివిజన్ లో ఉన్న లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . సీఎం రేవంత్ రెడ్డి మరియు మంత్రుల ఫోటోలకు పాలాభిషేకం చేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకాల వీరభద్రం , సుంకర సతీష్ వర్మ , జెట్టి లింగరాజు , కోంద్రు చైతన్య కుమార్ , అఫ్జల్ , ఆముదాల లక్ష్మన్ , ఉప్పి రెడ్డి , బాశెట్టి నాగేశ్వరరావు , గాదుదల వెంకటేష్ , గంగరబోయిన రవి , బొడ్డు శ్రీను , బొడ్డు వెంకన్న , వీర్ల రమణ , ఆటో కనకయ్య తదితరులు పాల్గొన్నారు .

# మామూనూరు విమానాశ్రయన్ని త్వరగా పూర్తి చేయాలి

- ఎంపీ రవిచంద్ర విజ్ఞప్తి

**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర,విప్ దీవకొండ దామోదర్ రావు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డిలు పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రాంమోహన్ నాయుడుతో భేటీ అయ్యారు.పార్లమెంట్ ప్రాంగణంలోని మంత్రి ఛాంబర్ లో మంగళవారం సాయంత్రం ఎంపీలు ఆయనతో సమావేశమై తెలంగాణలో విమానాశ్ర యాల ఏర్పాటుపై చర్చించారు. మామూనూర్ (వరంగల్) విమానాశ్రయం పనులు మొదలు పెట్టి త్వరితగతిన పూర్తి చేయాల్సిందిగా కోరారు.నిజాం కాలంలో నిర్మించిన మామూనూర్ నుంచి గతంలో



విమాన సర్వీసులు నడిచాయని,ఇక్కడ నుండి తిరిగి విమానాలు ప్రారంభిస్తే వరంగల్, దాని పరిసర జిల్లాలకు చెందిన ప్రయాణీకులకు సౌకర్యవంతంగా ఉంటుందని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డిలు మంత్రి రాంమోహన్ నాయుడుకు వివరించారు.అలాగే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి సమీపాన ప్రతిపాదిత విమానశ్రయం ఏర్పాటు ప్రక్రియను మరింత వేగవంతం చేయాల్సిందిగా వారు మంత్రిని కోరారు.సింగరేణి సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు నవభారత్,ఐటీసీ, మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్ సహా పలు పరిశ్రమలు నెలకొన్నాయని,దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి వచ్చేపోయే భక్తులకు ఇక్కడ ఏర్పాటు చేసే విమానాశ్రయం సౌకర్యవంతంగా ఉంటుం దని మంత్రి నాయుడుకు బీఆర్ఎస్ ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్‌రావు, పార్థసార థి రెడ్డిలు వివరించారు.అదేవిధంగా ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లా కేంద్రాల సమీపాన ప్రతిపాదిత విమానశ్రయాల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సిందిగా ఎంపీలు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు



**పెనుబల్లి, కెరటం న్యూస్**

పెనుబల్లి మండల సిపిఎం నాయకులను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూములను వేలం వేయటాన్ని నిరసిస్తూ హైదరాబాద్ వెళ్లటానికి బయలుదేరిన సిపిఎం కార్యకర్తలను అర్ధరాత్రి అరెస్టు చేయటం దుర్మార్గపు చర్య అని సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అన్నారు తెలంగాణ రాష్ట్రానికి విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించేటటువంటి విలువైన హెచ్సీయూ యూనివర్సిటీ భూములను వేలం పెట్టడం అంటే తెలంగాణ విద్యార్థి లోకానికి తీవ్ర నష్టం అని అన్నారు యూనివర్సిటీ విద్యార్థులు జరిపే నిరసనకు సిపిఎం ఎస్ఎఫ్ఐ మద్దతు ప్రకటించింది ఈ మద్దతుకు బయలుదేరిన సిపిఎం ఎస్ ఎఫ్ ఐ కార్యకర్తలను చిమట విశ్వనాథం బెజవాడ సాయి శేషు గుడిమెట్ల బాబు కార్యకర్తలను ప్రభుత్వం అప్రజాస్వామికంగా అరెస్టులు చేసినంత మాత్రాన ఉద్యమాలను ఆపలేరని ఇప్పటికైనా ప్రభుత్వం యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపి విద్యారంగాన్ని రక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు యూనివర్సిటీ భూములను కాపాడటం కోసం తెలంగాణ ప్రజలందరూ ముక్తకంఠంతో ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకించాలని కోరారు.

## హెచ్‌సియూ భూముల వేలాన్ని ఆపాలి

- విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యాన్ని అరెస్టులను ఖండిస్తున్నా
- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూములను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వేలం వేయడాన్ని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకించింది. భూముల వేలాన్ని అడ్డుకున్న విద్యార్థులపై పోలీసులు పాశవికంగా దౌర్జన్యం చేయడం అరెస్టులు చేయడాన్ని కేవీపీఎస్ తీవ్రంగా ఖండించింది. అరెస్టు చేసిన విద్యార్థులను, ప్రజా సంఘాల నాయకులను బేషరతుగా విడుదల చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను అమ్మడం ద్వారా ఆదాయం సమకూర్చుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తోందన్నారు కానీ నిలువ నీడ కోసం ప్రభుత్వ భూములలో పేదలు గుడిసెలు వేసుకుంటే ఆ గుడిసెలను తగులబెట్టి గుడిసెలు వేసుకున్న పేదలపై నిర్బంధాన్ని ప్రయోగిస్తుందన్నారు. ప్రభుత్వమే రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ఒడిగడితే ప్రజల ఆస్తులకు రక్షణ ఎక్కడ ఉంటుందని విమర్శించారు. తక్షణమే హెచ్ సి యు భూముల వేలాన్ని ఆపాలని అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థులను, ప్రజా సంఘాల నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై పోలీసులు దురుసుగా ప్రవర్తించడం ద్వారా ఎస్ఎఫ్ఐ నాయకుడు నవీన్ మరికొందరు విద్యార్థులకు బలమైన గాయాలయ్యాయని చెప్పారు.

తక్షణమే హెచ్ సి యూ భూముల వేలాన్ని ఆపాలని, హెచ్ సి యు భూముల అంశంపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, యూనివర్సిటీ విద్యార్థి, అధ్యాపక సంఘాలతో చర్చ జరపాలని డిమాండ్ చేశారు.

## ఎస్ఎఫ్ఐ నాయకుల అరెస్ట్ చేయటం దుర్మార్గపు చర్య

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన 400 ఏకరాల భూములను వేలం వేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర శాసనసభలో సి.ఎం.తప్పుడు ప్రచారం చేశారు. కార్పోరేట్ శక్తులకు భూములను అమ్మిన రాష్ట్ర ప్రభుత్వం హెచ్.సి.యు. భూములను అమ్మేందుకు అక్కడ అడవులను చదును చేయాలనే పేరుతో బుల్డోజర్, జెసిబిలను దింపి చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టింది. జెసిబిలను అడ్డుకున్న విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేసింది. ఎస్ఎఫ్ఐ నాయకులు ఎర్రం నవీన్‌ను అక్రమంగా అరెస్టు చేసి అర్ధరాత్రి వరకు ఏక్కడ ఉన్నాడో చెప్పకుండా, ఫోన్ లాక్కోని అర్ధరాత్రి హింవించి రిమాండ్ చేయటం, విద్యార్థలపై నిర్బంధాన్ని ప్రయోగించటం, పోలీసు బలగాలతో యూనివర్సిటీని నిర్బంధించటం వంటి సంఘలనలకు నిరసనగా శాంతియుత కార్యక్రమాలకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తే పోలీసులు అర్దరాత్రి నుండి జిల్లాలలో ఎస్ఎఫ్ఐ నాయకులను 298 మందిని ముందస్తు అరెస్టు చేయటం దుర్మార్గపు చర్య. మా పాలనలో నిర్బంధాలు ఉండవని అధికారంలో వచ్చిన వెంటనే ప్రగతి భవన్ కంచెలు తొలగించి ఇప్పుడు ఏకంగా ఇండ్లలోకి వెళ్ళి మరీ అరెస్టు చేయటాన్ని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటి ఖండిసస్తుంది. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. ఇటువంటి చర్యలతో విద్యార్థులు చేస్తున్న ఉద్యమాలను ఆపలేరు. ఈ అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, విద్యార్థులు ఖండిరచాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ కోరుతుంది.

# త్రిభువన్ బిల్లుతో 8 లక్షల మందికి శిక్షణ భేష్

- రాజ్యసభలో ఎంపీ వద్దిరాజు ప్రసంగం

**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**




త్రిభువన్ సహకర యూనివర్సిటీ బిల్లు - 2025 పై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు గాను కృతజ్ఞతలు తెలుపుతున్నానని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. సహకార రంగంలో విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధికి రూ. 1122 కోట్లు కేటాయించడం పట్ల కేంద్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నానని ఆయన చెప్పారు. త్రిభువన్ సహకార యూనివర్సిటీ ఏర్పాటుకు రూ. 500 కోట్లు కేటాయించడం, 284 కేంద్రాల ద్వారా 8 లక్షల మందికి శిక్షణను ఇవ్వాలని నిర్ణయించడాన్ని ఎంపీ రవిచంద్ర సమర్థించారు. సహకార సంఘాలను మరింత ఆధునీకరించడంలో భాగంగా డిజిటలైజేషన్ చేయడం,స్టార్టప్ లను ప్రోత్సహించడం, ఇందుకు గాను 600 కోట్లు కేటాయించడం ఆశాజనకంగా ఉందని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు. ఇందులో తమ తెలంగాణ రాష్ట్రానికి తగు ప్రాధాన్యత లభించకపోవడం తీవ్ర విచారకరమని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు. ఈ రంగానికి సంబంధించి హైదరాబాద్‌లో మాత్రమే శిక్షణా కేంద్రం ఉందని, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మంలలో కూడా వీటిని ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆయన చెప్పారు. వ్యవసాయం, సహకార రంగాల అభివృద్ధికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన పదేళ్ల పాలనలో విశేష కృషి చేశారని ఎంపీ వద్దిరాజు వివరించారు. సాగునీటి వనరులు, విద్యుత్ ఉత్పత్తిని బాగా పెంచడమే కాక వ్యవసాయానికి ఉచితంగా అందించి 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 3 కోట్ల మెట్రిక్ టన్నులకు పెంచడం జరిగిందని చెప్పారు. దేశంలో మరే రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో ఐకేపీ కేంద్రాలు 9000 ఏర్పాటు చేసి వరి, మొక్కజొన్న ఉత్పత్తులను మొత్తానికి మొత్తం కొనుగోలు చేశారని ఎంపీ రవిచంద్ర తెలిపారు. రైతుబంధు, రైతుబీ22603 రైతు వేదికలను నెలకొల్పి రైతన్నలు పంటల గురించి చర్చించుకునే విధంగా, అధికారుల సలహాలు పొందేలా కేసీఆర్ బంగారు తెలంగాణగా తీర్చిదిద్దారని ఆయన వివరించారు. రాష్ట్రంలో 900 సింగిల్ విండోలను కంప్యూటరీకరణ చేసి రైతులకు మరింత రుణ సదుపాయాన్ని కల్పించారని, ఎరువులు సకాలంలో అందేలా చర్యలు తీసుకున్నారని ఎంపీ వద్దిరాజు తెలిపారు. అలాగే, నీటి వనరులలో చేప పిల్లల్ని ఉచితంగా వేయడమే కాక దేశంలో మరెక్కడా కూడా లేనివిధంగా చేపల సంపదను పెంచారన్నారు. చేనేత, జౌళి రంగాలను, మహిళా స్వయం సహాయక సంఘాల పురోగతికి కేసీఆర్ ప్రాధాన్యతనిచ్చారని తెలిపారు. ఈ అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో "మిల్లెట్స్ పరిశోధన"కు గాను ప్రత్యేక విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ వద్దిరాజు విజ్ఞప్తి చేశారు. ఇందులో అన్ని రాష్ట్రాలకు అర్థవంతమైన ప్రాతినిధ్యం ఉండేలా చూడాలని, సహకార రంగం కేంద్రీకరణ రహితంగా ఉంటే మరింత బాగుంటుందని ఎంపీ వద్దిరాజు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# విరమణ ఉద్యోగానికి మాత్రమే.. ఉద్యమానికి కాదు

- సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

**కొత్తగూడెం బ్యూరో, కెరటం న్యూస్**





సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం, సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడు కామ్రేడ్ సురం ఐలయ్య జీవితం కార్మికుల, కర్షకులకు అంకితం ఇచేలా భవిష్యత్ కార్యాచరణ ఉండేలా నిర్ణయం తీసుకోవాలి అని సీపీ ఏం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. నేడు సింగరేణి మెయిన్ స్టోర్‌లో ఉద్యోగ విరమణ కార్యక్రమం లో పాల్గొని ప్రసంగించారు. ఐలయ్య జీవితం విద్యార్థి దశ నుండి పోరాట పటిమ గల వ్యక్తిగా ఎదిగాడని , యువజనిడుగా, కార్మికనాయకుడిగా ఏనాడు ఖాళీగా ఉండే వారు కాదని నిరంతరం ప్రజా కార్మిక సమస్యల పరిష్కారం కోసం పరితపించే ప్రయత్నం చేసేవారని పలువురు మాట్లాడుతూ ఐలయ్య జీవితం విశేషాలు తెలియజేస్తూ ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజె రమేష్, పట్టణ కార్యదర్శు లిక్కి బాలరాజు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, సీఐటీయూ, సీపీఎం నాయకులు వీరన్న, లక్మి, సత్య, ప్రసాద్, రాజా రావు, వై వెంకటేశ్వరరావు, సమ్మయ్య, రమేష్ బాబు, ఎన్ఎస్‌రాజు, సక్రం, పాల్గొన్నారు.

# సహకార ప్రగ్యా పథకం పురోగతి వివరాలేంటి..?

- తెలంగాణ రాష్ట్రంలో ప్రాంతీయ శిక్షణా కేంద్రాల సంఖ్య ఎంత..?
- లోక్ సభలో కోరి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**



సహకార ప్రగ్యా పథకం పురోగతి వివరాలు తెలపాలని, దేశవ్యాప్తంగా ప్రాంతీయ శిక్షణా కేంద్రాల సంఖ్యను పెంచాలని యోచిస్తే.. ఆ వివరాలేమిటో చెప్పాల్సిందిగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. దీనికి కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షా లిఖిత పూర్వక సమాధానమిచ్చారు.

**కేంద్రమంత్రి అమిత్ షా తెలిపిన వివరాలు ఇలా..**

నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ సీడీసీ) కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఒక చట్టబద్ధమైన కార్పొరేషన్.కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ ద్వారా ప్రవేశపెట్టిన ఒక ప్రత్యేక పథకమే ఈ..సహకార ప్రగ్యా.సహకార సంఘాలు, సభ్యులను శక్తివంతం చేయడానికి శిక్షణా కార్యక్రమాలు,వర్క్‌షాప్‌లు,సెమినార్‌లు నిర్వహించడం ప్రధాన లక్ష్యం.అందులో భాగంగానే..సహకార సంస్థలను ఆధునీకరిస్తూ డిజిటలైజ్ చేస్తూ గ్రామీణాభివృద్ధిని కాంక్షిస్తున్నాం.శిక్షణ, పరిశోధన మరియు కన్సల్టెన్సీ వింగ్‌గా పనిచేస్తున్న లక్ష్మణరావు ఇనామ్‌దార్ నేషనల్ అకాడమీ ఫర్ కోఆపరేటివ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఎల్ఐఎన్ఏసీ) ద్వారా సహకార ప్రగ్యాను అమలు చేస్తున్నాం. 2018-19 నుంచి ఈ ఏడాది.. ఫిబ్రవరి 28వ తేదీ నాటికి..మొత్తం 1,95,567 మందికి లబ్ధి చేకూరింది.తెలంగాణ రాష్ట్రంలో పథకాన్ని అమలు చేయడానికి హైదరాబాద్ లో ఒక ప్రాంతీయ శిక్షణా కేంద్రం కలదు.

# జై బాపు జై భీం జై సంవిధాన్ యాత్రను విజయవంతం చేయండి

- 18వ డివిజన్ శ్రీ రామ్ హిల్స్ నుండి ప్రారంభం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

నేడు ఉదయం 09:00 గంటలకు ఖమ్మం నియోజకవర్గ , ఖమ్మం నగరం లోని శ్రీ రామ్ హిల్స్ నుండి జరిగే జై బాపు! జై భీమ్!! జై సంవిధాన్!!! యాత్రను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పిలునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఖమ్మం నగరపాలక పరిధిలోని 60 డివిజన్ లలో ఉన్న కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు బూత్ లెవెల్ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు పాల్గొని రాహుల్ గాంధీ గారి ఆలోచన విధానాన్ని ఈ దేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, అలాగే కాంగ్రెస్ పార్టీ స్వతంత్ర సమరయోధుల పోరాట యోధులు కృషిని త్యాగాన్ని ప్రతి బూత్ లెవెల్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ రాబోయే తరాలకు ఈ దేశం సువర్ణ అక్షరాలతో లిఖించబడిన వారిపేర్లు మనుగడ ఉండాలని ఒక సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ భావించి ధృడ సంకల్పంతో, ఈనాడు బిజెపి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రాజ్యాంగ సూక్తులకు వ్యతిరేకంగా పనిచేస్తున్న తీరును ప్రజలకు వివరించాలని తద్వారా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎలాగైతే సువర్ణ పరిపాలన అందించాలనుకుంటుందో అది ప్రజలకు తెలియజేస్తూ రాహుల్ గాంధీ గారి నాయకత్వాన్ని వారి ఆలోచన విధానాన్ని అంబేద్కర్ ఐడియాలజీని గాంధీ ఐడియాలజీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు అదేవిధంగా గ్రామ లెవల్లో మున్సిపాలిటీ లెవెల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి బూతులో ప్రతి డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ఈ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ రకంగా అయితే నయవంచన చేసుకొని దుర్మార్గపు పాలనందించిందో దాన్ని ప్రజలకు తెలియజేస్తూ ఈనాడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను ప్రజలకు వివరిస్తూ అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇచ్చే విధానాన్ని ప్రజలకు తెలియజేయాలని దీనికి ప్రతి ఒక్క కార్యకర్త కంకణ బద్ధుడై పని చేయాలని ఎఐసిసి సందేశాన్ని టిపిసిసి ఆదేశాన్ని తూచా తప్పకుండా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున జిల్లాలో ప్రతి మారుమూల గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జరగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ





దుర్గాప్రసాద్ తో పాటు నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటి మేయర్ ఫాతిమా ముక్తార్ జోహార, కార్పొరేటర్లు కమర్తపు మురళీ,మండడపు లక్ష్మీ మనోహర్, పాకాలపాటివిజయ నిర్మలశేషగిరి, ఆళ్ల నిరిష అంజిరెడ్డి, చామకూరి వెంకటనారాయణ, అలియా,మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, మడూరి సైదారావు, వాసిం, పాషా, సంపటం నరసింహరావు, దాసరి పూర్ణ ,ఊరుకొండ చంద్రిక, గౌస్ పాషా,దారమల్ల భాస్కర్, బో లికొండ శ్యామల,కొమ్మినేని శివరామ్, కొలిపొంగు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడవ గ్యారంటీకి సమాధి...

- నిర్బంధలతో పాలన
- ఇదేనా కాంగ్రెస్ ప్రజలకిచ్చిన హామీ?
- ముందస్తు అక్రమ అరెస్టులకు సీపీఎం జిల్లా కమిటీ ఖండన
- అక్రమ అరెస్ట్ లకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా నిరసనలకు పిలుపు
- నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



తెలంగాణలో నిర్బంధాలు, అడ్డుగోడలు, అక్షలుండవు,ప్రజలకు అరు గ్యారంటీలతో పాటు 7 వ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని గొప్పగా చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం. ఆచరణలో తెలంగాణలో నిర్బందల పాలన కొనసాగిస్తున్నదని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు విమర్శించారు. జిల్లా అంతట అరెస్టులు చేయడం కరెక్ట్ కాదని అన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం కూడా ఇలాగే వ్యవహరించిందని, ఇలా వ్యవహరించ వల్ల ప్రజలకు దూరమైందని గుర్తు చేశారు. వారిలాగా మీరు కూడా వ్యవహరిస్తే భవిష్యత్తులో ప్రజలకు దూరమయ్యే అవకాశం ఉందని అన్నారు. ప్రజాస్వామ్యంలో తమ సమస్యల్లో పరిష్కారం కొరకు నిరసనలు తెలియజేయటం ప్రజాస్వామ్య హక్కు, వాటిని పోలీసుల ద్వారా అణిచి వేయడం, నిర్బంధించడం సిగ్గుచేటు. ఇలా వ్యవహరించడంలో కాంగ్రెస్ కు, బీఆర్ఎస్ కు తేడా ఏమిటని విమర్శించారు. హైదారాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ చెందిన 400 ఎకరాల భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం కోసం రియల్ ఎస్టేట్ మాఫియా ప్రభుత్వంలాగా వ్యవరిస్తున్నది. హెచ్ సీ యూ లో ఉద్యమాలను, నిరసనలను, సమావేశాలను నిషేధిస్తూ ఉత్తర్వులివ్వడం, విద్యార్థులపై నిర్భందం ప్రయోగించడం,అక్రమ కేసులు పెట్టడం చేసింది. హెచ్‌సీయూ భూములను కాపాడుకోవడం కోసం మంగళవారంన సీపీఎం ఛలో యూనివర్శిటీకి పిలుపునివ్వడం జరిగింది. ఖమ్మం జిల్లా నుంచి హైదారాబాద్ వెళుతున్న సీపీఎం, ప్రజా సంఘాల నాయకులను జిల్లా వ్యాప్తంగా మంగళవారం తెల్లవారు జామున 3 గం.ల నుంచే ఇండ్లల్లకు వెళ్లి ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బందించడం అమ్మానుషమని, అక్రమ అరెస్ట్ లను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ నిర్బందాలతో ప్రజా ఉద్యమాలను అణిచివేస్తూ, ప్రజల ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం కోసం చేసే కుట్రలను విరమించుకోవాలని, హెచ్ సీ యూ భూముల అమ్మకాలను నిలిపివేయాలి, సంస్థకే భూములు అప్పగించాలని నున్నా తన ప్రకటన లో కోరారు.




# భూ భారతితోనే భూ సమస్యలకు

# శాశ్వత పరిష్కారం..

## ఖమ్మంలో విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి

- ప్రజా ప్రభుత్వంలో భూ సమస్యలు లేని గ్రామాలే మా లక్ష్యం
- గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ బలోపేతం కోసమే 10,954 మంది జీపీఓల నియామకం
- మా ఆత్మగౌరవం కాపాడిన ప్రజా ప్రభుత్వానికి, జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డికి రుణపడి ఉంటాం...
- జీపీఓల రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు




**ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 01(కెరటం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న భూ భారతి చట్టంతోనే భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి అసలైన మార్గమని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి అభిప్రాయపడ్డారు. మంగళవారం ఖమ్మం లోని ఎన్ ఎస్ పీ గెస్ట్ హౌస్ లో గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు సారథ్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భూ భారతి చట్టం సమర్థవంతంగా నిర్వహిం చుకోవడానికి ప్రజా ప్రభుత్వం 10,954 గ్రామ పాలన అధికారుల పోస్టులను మంజూరు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తి స్థాయిలో రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని లచ్చిరెడ్డి అన్నారు. ప్రధానంగా భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో పాటు భూ భారతి చట్టం-2025తో రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాంది పలికిందని లచ్చిరెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని సుమారు 70లక్షల మంది రైతులకు క్షేత్రస్థాయిలో రైతులకు, ప్రజలకు సేవలందిం చేందుకు 10,954 మంది గ్రామ పాలన అధికారుల పోస్టులను మంజూరు చేశారని తెలిపారు. పూర్వ వీఆర్వోలు, వీఆర్ఏలను మళ్లీ మాతృసంస్థలోకి తీసుకు రావడానికి సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుని పూర్ వీఅర్వోలు, వీఆర్ ఏ ల కుటుంబాలలో వెలుగులు నింపారని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల ఏర్పాటు, తహ శీల్దార్లు, ఆర్డీఓలు, జేసీలు కొల్పోయిన అధికారాలను భూభారతి చట్టంతో పునరుద్ధరిం చుకున్నామని లచ్చిరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యం అయిన రెవెన్యూ శాఖను బలోపేతం చేసినందుకు గాను సీఎం రేవంత్‌రెడ్డికి, రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డికి లచ్చిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. గతంలో జీఓ నం.317తో రాష్ట్రంలో ఉద్యోగులను చిన్నాభిన్నం చేసిన నేపథ్యంలో ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తలకు సైతం చెట్టుకొక్కరికి పుట్టకొక్కరికి పోస్టింగ్ లు ఇచ్చారు. జేఏసీ ఉద్యమ ఫలితంగా స్పౌజ్, మెడికల్, తదితర కోణాలలో ప్రభుత్వం బదిలీలను చేసిందన్నారు. రాష్ట్రంలో కొత్త డివిజన్లు, కొత్త మండలాలలో పోస్టుల మంజూరు, జూనియర్ అసిస్టెంట్ల నుంచి డిప్యూటీ కలెక్టర్లు వరకు పదోన్నతులు సాధించడం, తహశీల్దార్లు, ఆర్డీఓలు, జేసీలు గతంలో కొల్పోయిన అధికారాలను భూభారతి చట్టం-2025తో పునరుద్ధరణ, పూర్వ వీఆర్ఏలు వేరువేరు జిల్లాలకు బదిలీ అయిన వారిని తిరిగి వారి సొంత జిల్లాకు తీసుకురావడం తెలంగాణ రాష్ట్ర అండతో రాష్ట్ర ఉద్యోగ జేఏసీ ఉద్యోగులకు అండగా నిలిచిందని అన్నారు. 10 ఏళ్ల తర్వాత 330 మందిని అధికారికంగా అవుట్ సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా నియాకం చేయడం, 670 మంది ఫీల్డ్ అండ్ టెక్నికల్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రైవేట్ యాజమాన్యం నుండి ప్రభుత్వ కార్పొరేషన్‌కు బదిలీ చేయడం ప్రస్తుత ప్రజాప్రభుత్వం ఉద్యోగులకు మేలు చేసేలా ప్రభుత్వ పెద్దలతో ఒప్పించా మని లచ్చిరెడ్డి తెలిపారు. గ్రామ పాలన ఆఫీసర్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు మాట్లాడుతూ.. గత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా వీఆర్వోలు, వీఆర్ఏ లను అన్యాయంగా అర్ధరాత్రి లాటరీ పద్ధతిలో వివిధ శాఖలకు బదిపలీ చేసి ఆత్మాభిమానం దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. లచ్చిరెడ్డి సారథ్యంలో వీఆర్వోలకు పూర్వవైభవం సాధించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు డీఎస్ వెంకన్న, మంగీలాల్, సర్వే విభాగం ఉద్యోగుల సంఘం నాయకులు బుచ్చయ్య, టిజిటీఏ ఖమ్మం, భద్రాద్రి జిల్లా కన్వీనర్ కోట రవికుమార్, టీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, రాష్ట్ర సెక్రటరీ జనరల్ పూల్ సింగ్ చౌహాన్, టీజీటీఏ కోశాధికారి శ్రీనివాస్ శంకర్రావు, టిజీటీఏ రాష్ట్ర బాధ్యులు ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### లచ్చిరెడ్డి కి గరికె ఉపేంద్ర రావు సన్మానం....

మంగళవారం ఖమ్మం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి బృందానికి గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు ఆద్వర్యంలో శాలువా బొకేతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇటీవల మృతి చెందిన పొట్ట పెంజర రాజారావు కుటుంబ సభ్యులను జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి తో కలిసి గరికె ఉపేంద్రరావు, రాష్ట్ర నాయకులు, పరామర్శించి వారికి ఓదార్పును కలిగించారు. అనంతరం లచ్చిరెడ్డితో కలిసి గరికె ఉపేంద్రరావు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాకా రమేష్, శ్రీనివాస్ శంకర్రావు, ప్రేమ్ కుమార్, పాల్ సింగ్, పాండు నాయక్, సలీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.





### పొట్టపెంజర రాజారావు చిత్ర పటానికి నివాళులు..

విశ్రాంత ఆర్డిఓ పొట్టపెంజర రాజారావు మృతి రెవిన్యూ శాఖతోపాటు రెవెన్యూ ఉద్యోగులకు తీరని లోటు అని తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులు వి లచ్చిరెడ్డి అన్నారు మంగళవారం విశ్రాంత ఆర్డిఓ రాజారావు కుటుంబ సభ్యులను కలిసి వారిని ఓదార్చారు ఈ సందర్భంగా రాజారావు చిత్రపటానికి లచ్చిరెడ్డి నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజారావు ప్రభుత్వ ఉద్యోగిగా నిబద్ధతతో నిజాయితీగా ప్రభుత్వానికి ప్రజలకు సేవలు అందించాలని గుర్తు చేసుకున్నారు రెవెన్యూ పత్రిక నిర్వహించడంలో రాజారావు పాత్ర ఎంతో ఉందని ఆయన కృషి వల్లనే అనేకమైన వ్యాసాలు కథనాలు రాసుకున్నామని అని తెలిపారు ఆయన జీవితాంతం నిజాయితీతో క్రమశిక్షణగా ఆదర్శవంతమైన జీవితం జీవించారని లచ్చిరెడ్డి గుర్తుచేసుకున్నారు రెవిన్యూ వ్యవస్థకు మంచి పేరు తెచ్చిన రాజారావు కుటుంబ సభ్యులకు తాము అండగా ఉంటామని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి తెలిపారు

# కార్మికుల సొంతింటి కల నెరవేర్చండి..

- కోర్ట్ రోడ్డు, త్రిమాత టెంపుల్ రోడ్లను డబుల్ రోడ్లుగా విస్తరించండి
- 17 కమ్యూనిటీహాళ్ళ నిర్మాణానికి స్థలాలు కేటాయించాలి
- వీకే ఉపరితల గని సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టేందుకు చర్యలు చేపట్టాలి
- కొత్తగూడెం ఎమ్మెల్యే, గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు కూనంనేని
- సింగరేణి ప్రధాన కార్యాలయంలో సంస్థ సిఏండి బలరాంతో ఎమ్మెల్యే భేటీ



శామ్, ఏప్రిల్01(కెరటం ప్రతినిధి)

సంస్థ అభివృద్ధికోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికుల సొంతింటి కల నెరవేర్చేవిదంగా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా సంస్థకు సేవ చేసి పదవి విరమణ పొందిన కార్మికులు నివసిస్తున్న క్వార్టర్లను పూర్తిస్థాయిలో కేటాయించి గృహవసతి కల్పించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంను కోరారు. సంస్థ ప్రధాల కార్యాలయంలో మంగళవారం సిఏండితో సమావేశమై కార్మికులు, మాజీ కార్మిక కుటుంబాలు, కోల్ బెల్ట్ ప్రాంతాల సంబంధించిన పలు అంశాలను అయన దృష్టికి తీసుకెళ్లారు. తన ప్రతిపాదనలను లేఖల రూపంలో అధికారికి అందించారు. మూడుగంటలపాటు సుదీర్ఘంగా చర్చించిన అనంతరం కూనంనేని మాట్లాడుతూ సంస్థలో పనిచేసి పదవి విరమణ పొందిన కార్మికులకు నిలువ నీడలేని పరిస్థితులు నెలకొంటున్నాయని, కార్మికులకు సొంతింటి పథకాన్ని అమలు చేస్తామని గతంలో ఐటీయూసీతో జరిగిన ఒప్పందాన్ని సిఏండి చేశామన్నారు.

కార్మికులు పదవి విరమణ పొందిన అనంతరం వారు నివసిస్తున్న క్వార్టర్లను వారికి కేటాయించి యాజమాన్య హక్కు కల్పించాలని కోరామని తెలిపారు. పోస్టాఫీసు సెంటర్ నుంచి హేమచంద్రాపురం ఉన్న రోడ్డు బొగ్గు లారీల రాకపోకల వాళ్ళ పూర్తిగా శిధిలమైందని, తరచు ప్రమాదాలు చోటుచుకుంటున్నందున ఈ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించి, డివైడర్తోపాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలనీ అదేవిధంగా బస్టాండు సెంటర్ నుంచి త్రిమాత టెంపుల్ వరకు ఉన్న రోడ్డును కూడా విస్తరించి డివైడర్లు ఏర్పాటు చేసే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరామన్నారు. కొత్తగూడెం ప్రాంతంలో 17 కమ్యూనిటీ హాళ్లు నిర్మించేందుకు ప్రతిపాదించామని అందుకు కావాల్సిన స్థలాలని యాజమాన్యం కేటాయించాలని, కొత్తగూడెం, రామవరం ప్రాంతాల్లో వున్నా కమ్యూనిటీ హాళ్లను ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలనీ కోరామన్నారు. ఎంజి రోడ్డులోని సంస్థకు చెందిన షాపింగ్ కాంప్లెక్సును ఆధునిక పద్దతిలో నిర్మాణం చేయాలనీ, ఇక్కడి ప్రజల అవసరాల దృష్ట్యా సంస్థ ఆధ్వర్యంలో మల్టిప్లెక్సు నిర్మాణం చేపట్టాలని కోరామన్నారు. త్వరలో ప్రారంభం కానున్న వికె ఉపరితల గని నిర్వహణను సంగరేణి యాజమాన్యమే చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని, ప్రేవేటు సంస్థలకు అప్పగిస్తే అడ్డుకుంటామని సిఏండికి తెలిపామన్నారు. తమ ప్రతిపాదనలపై సిఏండి సానుకూలంగా స్పందించారని, త్వరలో వీటి అమలుకు యాజమాన్యం చర్యలు చేపడుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, యూనియన్ ప్రధాన కార్యదర్శి కె రాజ్ కుమార్, నాయకులు కె సారయ్య, వట్టికొండ మల్లికార్జున్ రావు, ఎస్ వి రమణమూర్తి, సందెబోయిన శ్రీనివాస్, సింగరేణి డైరెక్టర్ (పా) వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్లు రాధాకృష్ణ, రాజేశ్వర్ రావు, సూర్యనారాయణ తదితరులు వున్నారు.

# తాగునీటి ఎద్దడి నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టండి

- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కూనంనేని అధికారులతో సమీక్ష



శామ్, ఏప్రిల్01(కెరటం ప్రతినిధి)

వేసవి ఎండలు తీవ్రరూపం దాలుస్తున్న పరిస్థితిలో గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో తాగు నీటి ఎద్దడి నివారణకు పటిష్టమైన చెర్యలు చేపట్టాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివ రావు ఆదేశించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొత్తగూడెం, పాల్వంచ మున్సిపల్, పబ్లిక్ హెల్త్, భగీరథ, ఆర్ డబ్ల్యూ ఎస్, గ్రిడ్ అధికారులతో మంగళవారం సమీక్షా నిర్వహించారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ ప్రతిపాదనలో ఉన్న మంచినీటి పథకాలు, బోర్లు, పైప్ లైన్లను తక్షణమే పూర్తి చేసి ప్రజలు అందుబాటులోకి తేవాలని, మరమ్మతులకు గురైన బోర్లు, పైప్ లైన్లను, మంచినీటి ట్యాంకులకు తక్షణమే మరమత్తులు చేయాలనీ ఆదేశించారు. ఎక్కడ తాగునీటి సమస్య ఉన్నా అధికారులు స్పందించి పరిస్కారానికి చర్యలు తీసుకోవా లని, తాగునీటి సమస్య పరిస్కారానికి కావాల్సిన నిధులు కేటాయించే విషయంలో తొలి ప్రాధాన్యత ఇస్తానని, ఎన్ని నిధులైనా కేటాయించేం దుకు వెనుకాడేది లేదన్నారు. నీటి సమస్య పరిస్కారం కోసం నియోజకవర్గానికి మంజూరైన రూ.1.90కోట్ల నిధులకు సంబందించిన పనులు తక్షణమే ప్రారంభిం చాలని త్వరితగతిన పూర్తి చేయాలనీ సూచించారు. నీటి పథకాలకు కావాల్సిన నిధుల ప్రతిపాదనలు తక్షణమీ అందించాలని సూచించారు. మంచినీటి సమస్యపై ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యా దులు అందినా అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుం దని, విధులపట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సమీక్షలో మున్సిపల్ కమిషనర్ సుజా త, పబ్లిక్ హెల్త్ డి ఈ శ్రీనివాస్, మిషన్ భగీరథ డ్ ఈ సాయి, ఆర్డబ్ల్యూఎస్, ఎస్ డీఈ శివయ్య, మున్సి పల్ డిఈ రవి కుమార్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# రేపు జిల్లా వ్యాప్త నిరసనలు

- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు



శామ్, ఏప్రిల్01(కెరటం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన కేంద్ర విద్యాలయమైన హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాల యంలో 400 ఎకరాల భూమిని ప్రైవేట్, కార్పొరేట్ శక్తులకు అప్పగిం చేందుకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమిలో అత్యంత విలువైన అటవీ సంపద, ఖనిజ సంపద, వందల సంఖ్యల్లో జంతు జాతులు, పక్షులు ఉన్నాయని, ఈ భూముల్లో పదుల సంఖ్యలో జెసిబిలతో, బుల్డోజర్లతో మొక్కలను తీసేసి భూమిని చదును చేస్తున్నారని దీనితో యూనివర్సిటీలో జీవవైవిధ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని, జీవవైవిధ్యం దెబ్బతిని అనేక పక్షి,జంతు జాతులు అంతరించి పోయే ప్రమాదం ఉందన్నారు. అత్యంత విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్ వ్యక్తులకు అప్పనంగా అప్పగించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కుట్రజేస్తుందన్నారు. యూనివర్సిటీ భూముల్లో రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా ప్రవేశించి రాత్రిళ్ళు జెసిబి లతో అడవిని చదును చేయ డాన్ని ఖండించిన విద్యార్థులను అక్రమంగా లాకెళ్లి అరెస్టులు చేయడం, నిర్బంధించడం ఎలా ప్రజాపాలన అవుతుంది అని ప్రశ్నించారు. విద్యార్థులపై లాఠీ జార్జి చేశారని, విద్యార్థినిల జుట్టు పట్టుకుని ఈడ్చుకెళ్ళారని అన్నారు. అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీసులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎటువంటి రాష్ట్ర పిలుపు లేకున్నా విద్యార్థులను ప్రజాసంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. అక్రమ అరెస్టులు నిరసిస్తూ రేపు జిల్లా వ్యాప్త నిరసనలకు పిలుపునిస్తున్నట్టు తెలిపారు.



# సంక్షేమ పథకాల్లో 'సన్నబియ్యం'కీలకం

- ప్రభుత్వ ప్రతిష్టను పెంచనున్న సన్నబియ్యం పథకం
- అవినీతి, అక్రమాలకు తావులేకుండా పథకం కొనసాగించాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- 'సన్న బియ్యం పంపిణీ'పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

శామ్, ఏప్రిల్01(కెరటం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల్లో సన్న బియ్యం పంపిణి పథకం కీలకంగా మారనుందని, పేద కుటుంబాల ఆకలితీర్చే ఈ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సాహసమేనని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని 28వ వార్డు రామాటాకీస్ ఏరియా, చుంచుపల్లి మండలంలోని రాంనగర్, సుజాతనగర్లో రేషన్ షాపుల్లో సన్నబియ్యం పథకాన్ని కూనంనేని ప్రారంభించి మాట్లాడారు. గత పాలకుల సన్న బియ్యం పథకం అమలు ప్రకటనకు పరిమితమైందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఇతర రాష్ట్రాలకు ఈ పథకం ఆదర్శమని అన్నారు. ప్రజల ఆరోగ్యానికి, పోషకాహార భద్రతకు ఈ పథకం దోహదపడుతుందని, ఈ పంపిణీ కార్యక్రమాన్ని పేదవర్గాల సద్వినియోగం చేసుకోవాలని కోరుకుం టున్నాను. పథకాన్ని ఎలాంటి అవినీతి, అక్రమాలకూ తావు లేకుండా పకడ్బందీగా కొనసాగించాలని, సంబంధిత అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. పేదల బియ్యం పక్కదారి పడితే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్ర మంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయ కులు నాగ నాగసీతారాములు, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి రుక్మిణీ దేవి, సివిల్ సప్లైస్ డిఏం త్రినాధ్, సీల్దార్లు పుల్లయ్య, కృష్ణ, శిరీష, డిటి మహేష్, స్థానికులు వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, భాగం మహేశ్వర్ రావు, జక్కుల రాములు, కొమారి హన్మంతరావు, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, నేరెళ్ల శ్రీనివాస్, భూక్యా శ్రీనివాస్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణ చారి, సుధాకర్, దుర్గ, యాలాద్రి, యాకుబ్, యాసిన్, వేణు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై కదం తొక్కిన

# గులాబీ దండు..

## వనమా రాఘవ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో భారీ నిరసన ప్రదర్శన...

- కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని అంబేద్కర్ విగ్రహం దగ్గర వినూత్న రీతిలో ప్రదర్శన
- కాంగ్రెస్ ప్రభుత్వంపై పోస్ట్ ఆఫీస్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన
- కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన మాజీ మంత్రి వనమా
- ఆస్తులు అమ్మడం.. అప్పులు తేవడం.. కాంగ్రెస్ ఎజెండా..
- 40వేల ఎకరాలు అమ్మారు.. సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న 400 ఎకరాలు వదిలిపెట్టు..
- హెచ్‌సీయూ భూముల వేలాన్ని తక్షణం విరమించుకోవాలి
- ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాలపై ప్రభుత్వం అణిచివేతకు పాల్పడడం సిగ్గుచేటు..
- ఆరు గ్యారెంటీల ఇస్తానని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు





**శామ్, ఏప్రిల్01(కెరటం ప్రతినిధి)**

ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూములను వేలం వేయాలని చూస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బిఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని బస్టాండ్ సెంటర్ నుంచి పోస్టాఫీస్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు నల్ల రిబ్బన్లు కళ్లకు కట్టుకుని భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వందలాది మంది బిఆర్ఎస్ నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పోస్ట్ ఆఫీస్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన చేశారు. అనంతరం కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్తగూడెం వన్‌టౌన్ సీఐకి ఫిర్యాదు చేశారు. అనంతరం వనమా వెంకటేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని కోరారు. 420 వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి ఇచ్చిన వాగ్దాన నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల అసహ్యించుకుంటున్నారని తెలిపారు. హెచ్‌సియు భూములను అక్రమంగా అర్ధరాత్రి పూట బుల్డోజర్లతో ఖాళీ చేయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండించారు. హెచ్‌సియు యూనివర్సిటీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులను, మహిళా విద్యార్థులని చూడకుండా బట్టలు చిరిగేలా కొట్టిన పోలీసుల వైఖరిని తీవ్రంగా ఖండించారు. మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తామని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రజా పాలన పేరుతోటి అధికారంలోకి వచ్చి రాక్షస పాలన చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. భూములు రక్షించాలని ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాలపై ప్రభుత్వం అణిచివేతకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. హెచ్‌సియూ భూముల పరిరక్షణకు విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతిస్తుందన్నారు. అర్ధరాత్రి బుల్డోజర్లను ఏర్పాటు చేసి భూములను చదును చేయడం దుర్మార్గమన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని తక్షణం విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపిపి బాధావత్ శాంతి, మాజీ కౌన్సిలర్లు అంబుల వేణు, రుక్మందర్ బండారి, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజి ఉర్దూ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, టీబీజీకేఎస్ నాయకులు కూసాని వీరభద్రం, మాజీ సర్పంచ్ ఆంగోత్ మోతి, సాగర్, రజాక్, మాజీ ఉపసర్పంచ్ దుర్గేష్, టిఆర్ఎస్వీ నియోజకవర్గ నాయకులు బత్తుల మధుచంద్, బిఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ (సంపు), నవతన్, నాగబాబు, రాజేంద్రప్రసాద్, కన్నె, జానీ, తాండ్ర శ్రీను, కరాటే శ్రీను, వినోద్, పిల్లి కుమార్, బాచి, రేగళ్ల పూర్ణ, బొమ్మిడి రమాకాంత్, బొందుగల శ్రీధర్, దుంపల ఓం ప్రకాష్, ఇక్బాల్, కొయ్యడ శ్రీను, అవునూరి చంద్రయ్య, కాజా, షరీఫ్, మహిళా నాయకురాలు మంజుల, సింధు తపస్వి, భూక్య వీరన్న, రెడ్డి బ్రదర్స్, శేఖర్, కంచర్ల రామారావు, లచ్చిరాం, వెంకన్న, నక్క మధు, శ్రీను, సురేష్, పొదిలి చిన్న, మరియు నవభారత్ ఆనంద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇందిరమ్మ రాజ్యం అంటే విద్యార్థుల హక్కులను కాలరాయడమేనా ?

- ముందస్తు అరెస్ట్ చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులను విడుదల చేయాలి
- 400 ఎకరాల భూమిని యూనివర్శిటీ పేరుతో రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలి
- ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ డిమాండ్




**శామ్, ఏప్రిల్01(కెరటం ప్రతినిధి)**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన 400 ఏకరాల భూములను వేలం వేయాలని తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా యూనివర్సిటీ విద్యార్థులు పోరాడుతుంటే వారిని అక్రమంగా వీధి రౌడీల లాగ లాక్కొని వెళ్ళి అరెస్ట్ చేయడం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న సిగ్గుమాలిన చర్య అని ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద నాగకృష్ణ , బయ్య అభిమన్యు అన్నారు. వేల కోట్ల విలువైన హెచ్. సి. యు భూములను కార్పోరేట్ శక్తులకు దారదత్తం చేసేందుకై రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్ కుట్ర పన్నుతోందని అన్నారు. అక్కడ అడవులను చదును చేయాలనే పేరుతో బుల్డోజర్, జెసిబిలను దింపి చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టిందన్నారు. ఎన్నో వృక్ష , జంతు జాతులకు నిలయంగా ఉన్న ఆ భూములను వేలం వేయడం సరికాదన్నారు. జెసిబిలను అడ్డుకున్న విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేశారన్నారు. విద్యార్థలపై నిర్బంధాన్ని ప్రయోగించటం, పోలీసు బలగాలతో యూనివర్సీటీని నిర్బంధించటం వంటి సంఘటనలకు నిరసనగా శాంతియుత కార్యక్రమాలకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తే పోలీసులు అర్దరాత్రి నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 25 మంది ఎస్ఎఫ్ఐ నాయకులను మందిని ముందస్తు అరెస్టు చేయటం హేయమైన చర్య అన్నారు. మా పాలనలో నిర్బంధాలు ఉండవని అధికారంలో వచ్చిన వెంటనే ప్రగతి భవన్ కంచెలు తొలగించి ఇప్పుడు ఏకంగా ఇండ్లలోకి వెళ్ళి మరీ అరెస్టు చేయటాన్ని వారి ప్రభుత్వం యొక్క నియంత పాలనకు నిదర్శనంగా చెప్పవచ్చు అని అన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని, హెచ్. సి.యు భూములను యూనివర్సిటీ పేరుతో రిజిస్ట్రేషన్ చేయాలని లేకపోతే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటువంటి చర్యలతో విద్యార్థులు చేస్తున్న ఉద్యమాలను ఆపలేరని ఖండించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాంచరణ్, జిల్లా నాయకులు మల్లేష్ , రఘు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.